**రాకేష్ శర్మ**

ఇండియన్ న్యూస్‌పేపర్ సొసైటీ (ఐఎన్ఎస్) అధ్యక్షుడిగా రాకేష్ శర్మ ఎన్నికయ్యారు. సెప్టెంబర్ 30న నిర్వహించిన ఐఎన్ఎస్ 84వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక చేపట్టారు. ఈయన హిందీ దినపత్రిక 'ఆజ్ సమాజ్' సీఈవోగా వ్యవహరిస్తున్నారు. 2023-24కు ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. డిప్యూటీ ప్రెసిడెంట్‌గా ఎంవీ శ్రీయాంశ్ కుమార్ (మాతృభూమి ప్రతినిధి-మలయాళం), వైస్ ప్రెసిడెంట్‌గా వివేక్ గుప్తా (సన్మార్గ్-హిందీ), హానర్ ట్రెజరర్‌గా తన్మయ్ మహేశ్వరి (అమర్ ఉజాలా-హిందీ), ప్రధాన కార్యదర్శిగా మేరీ పాల్ ఎంపికయ్యారు. వివిధ రాష్ట్రాల్లోని పలు పత్రికలకు చెందిన 41 మంది ప్రతినిధులను కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# 'ది పవర్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్' అని దేన్ని పిలుస్తారు?

## దక్షిణ అమెరికా

- త్రిభుజాకారంలో ఉన్న దక్షిణ అమెరికాను పక్షిఖండం అని అంటారు.

సరిహద్దులు :- ఉత్తరాన కరేబియన్ సముద్రం
తూర్పున అట్లాంటిక్ మహాసముద్రం
పడమర పసిఫిక్ మహాసముద్రం

**4 రకాల భౌతిక స్వరూపాలు:-**

1) ఆండీస్ పర్వతాలు
2) తూర్పున ఉన్నత భూములు
3) మధ్యపల్లపు భూములు
4) తీర మైదానాలు

1. **ఆండీస్ పర్వతాలు :-** ప్రపంచంలో పొడవైన శ్రేణులు 1000 KM పొడవున ఉత్తర కొలంబియా, వెనెజులా నుంచి దక్షిణాన కేప్‌హార్న్ వరకు విస్తరించి ఉన్నాయి. ఇవి నవీన ముడత పర్వతాలు.

- **ఇవి 3 రకాలు :** 1) ఉత్తర ఆండీస్-వెనెజుల, కొలంబియా, ఈక్వెడార్
  2) మధ్య ఆండీస్- పెరూ, బొలీవియా
  3) దక్షిణ ఆండీస్- అర్జెంటీనా, చిలీ
- ఆండీస్ శ్రేణులు నిలువుగా మూడు శ్రేణులుగా
  1) కార్డిల్లెరా ఆక్సిడెంటల్
  2) కార్డిల్లెరా సెంట్రల్
  3) కార్డిల్లెరా ఓరియంటల్‌లు పశ్చిమం నుంచి తూర్పునకు ఉన్నాయి.
- ఇవి బొలీవియాలో అత్యంత వెడల్పుగా, వీటిలో ఎత్తైన భాగం అకాంకాగ్వ శిఖరం ( 6961 M) . దక్షిణ అమెరికాలో ఎత్తైన శిఖరం. పశ్చిమార్ధగోళానికి ఎత్తైన శిఖరం. అదేవిధంగా దక్షిణార్ధగోళంలో కూడా ఎత్తైన శిఖరం ఇదే.
- ఈ పర్వతాల్లో కొన్ని అగ్ని పర్వత శిఖరాలు కూడా ఉన్నాయి. కొటపాక్స్(ఈక్వెడార్), ఓజోస్ డెల్ సలాడో (అర్జెంటీనా, చిలీ)
- ఓజోస్ డెల్ సలాడో ప్రపంచంలో అత్యంత ఎత్తైన క్రియాశీలక అగ్నిపర్వతం ( 6,893 మీ)
- ఆండీస్ పర్వతాలు తూర్పున (బొలీవియా) బొలీవియా పర్వత పాద పీఠభూమి కలదు. దీనిలో 'టిటీకాక' సరస్సు ఉంది.

2. **తూర్పు ఉన్నత భూములు :-** ఇవి పురాతనమైన పీఠభూములు. ఇవి గోండ్వానా భూభాగంలోనివి. ఇవి భారత ద్వీపకల్ప పీఠభూమిని పోలి ఉంటాయి. వీటిని 3 భాగాలుగా విభజించారు.

A) **బ్రెజిల్ ఉన్నత భూములు:-** ఆగ్నేయ భాగంలో ఉన్న విశాల పీఠభూమి. దీనికి పశ్చిమాన మాటోగ్రాసో పీఠభూమి, దక్షిణాన సెర్రా జెరాల్ పీఠభూములు ఉన్నాయి.

- ఈ పీఠభూమి కాఫీ, చెరకు పంటలకు ప్రసిద్ధి.

B) **గయానా ఉన్నత భూములు :-** ఇది ఉత్తర భాగాన ఉన్నది. ఈ పీఠభూమి ఒరినొకనది, అమెజాన్ పరీవాహక ప్రాంతానికి జల విభాజకంగా ఉంది. వీటిలో ఎత్తైన శిఖరం రొరైమా(2,689 మీటర్లు)

- ప్రపంచంలో ఎత్తైన జలపాతం ఏంజెల్. ఇది గయానా ఉన్నత భూముల్లో ఉంది .

C . **పెటగోనియా ఉన్నత భూములు :-** ఆండీస్‌కు తూర్పున అర్జెంటీనా దేశంలో గల పీఠభూమి. పర్వత వర్షాచ్ఛాయ ప్రాంతానికి చెందిన అర్ధశుష్క ప్రాంతం.

3) **మధ్యపల్లపు ప్రాంతాలు :-** ఆండీస్ పర్వతాలకు , తూర్పు మెట్ట భూములకు మధ్యగల పల్లపు ప్రాంతాలు. దీని ఉత్తర భాగం మొత్తం అమెజాన్ పరీవాహకంలోను, దక్షిణ భాగం పరాగ్వే నదీ పరీవాహంలో ఉంది.

- ఉత్తర ప్రాంతంలో భూమధ్యరేఖా వర్షారణ్యాలు ఉండగా, దక్షిణభాగంలో విశాఖ గడ్డి భూములు ఉన్నాయి.

4) **తీర మైదానాలు :-** పెరూ, చిలీ తీర ప్రాంతాల్లో సన్నని తీర మైదానాలు ఉన్నాయి. ఇవి శుష్క ప్రాంతాలుగా ఉన్నాయి. అటకామా ఎడారి ఇక్కడే ఉంది.

- వెడల్పు మైదానాలు బ్రెజిల్, అర్జెంటీనాలోని తూర్పు తీరంలో ఉన్నాయి.



**ద్వీపాలు:-** 1) ఫాక్‌లాండ్ ద్వీపాలు -50 డిగ్రీల అక్షాంశానికి దక్షిణాన ఇవి ఉన్నాయి. దక్షిణ అట్లాంటిక్‌లో ఉన్న ఈ ద్వీపాలను ' మాల్వినస్ ద్వీపాలు' అంటారు

2) **గాలఫోగాస్ ద్వీపాలు :-** ఈక్వెడార్‌కు తూర్పున పసిఫిక్‌లో గల ద్వీప సముదాయం

3) **ట్రినిడాడ్ ద్వీపం:-** వెనీజులాకు ఉత్తరాన అట్లాంటిక్ మహాసముద్రంలో ఉంది.

4) **టియెర్రానడెల్ ప్యూగో ద్వీపం :-** మాగెల్లాన్ ఛానల్‌కు దక్షిణాన చిలీ, అర్జెంటీనా దేశాల ఆధీనంలోగల ద్వీపం.

**నదులు : 1) అమెజాన్ నది :** ప్రపంచంలోనే అతి పెద్దనది. ప్రపంచ నదుల్లో 1/6 వంతు నీరు ఈ నది గుండా ప్రవహిస్తుంది. 6,400 కి. మీ పొడవుగల ఈ నది భూ మధ్య రేఖకు సమాంతరంగా ప్రవహిస్తూ మారజో వద్ద అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది .

- ఎడమ వైపున నీగ్రో, జాపుర ఉపనదులు, కుడివైపున మదీరా, తొపజోస్ ఉపనదులు. దీని పరీవాహకంలో పోడు వ్యవసాయాన్ని '' గైకాస్'' అంటారు .

2) **పరాన నది :** ఇది బ్రెజిలియన్ ఉన్నత భూముల వద్ద ప్రారంభం అవుతుంది. దక్షిణ అమెరికాలోని అతిపెద్ద డ్యామ్ ఇతైపు. దీనిని ఈ నదిపైనే నిర్మించారు.

3) **ఒరినాకో నది :-** గయానా ఉన్నత భూముల్లో ప్రారంభం అయి వెనీజులా దేశంలో ప్రవహిస్తుంది.

- ఒరినాకో ఉపనది అయిన చరున్ నదిపై ఏంజెల్ జలపాతం ఉంది. ఇది ఉత్తరంగా ప్రవహిస్తూ అట్లాంటిక్‌లో కలుస్తుంది.

4) **మాగ్డలీన నది :-** ఇది కార్డిల్లెరా ఓరియెంటల్, కార్డిల్లెరా ఆక్సిడెంటల్ శ్రేణుల మధ్యగల పగులు లోయగుండా ప్రవహిస్తుంది. ఇది ఉత్తరంగా ప్రవహిస్తూ కరేబియన్ సముద్రంలో కలుస్తుంది.

5) **కొలరాడోనది :-** చిలీ దేశంలో గల ఆండీస్ పర్వతాల తూర్పువాలులో పడిన వర్షం కొలరాడో నదిగా తూర్పు దిక్కుగా ప్రవహించి బ్లాంకా అఖాతం వద్ద అట్లాంటిక్‌లో కలుస్తుంది.

6. **సావో ప్రానిస్కోనది:-** బ్రెజిల్ దేశంలో ఉంది. కనస్టా పర్వతాల్లో పుట్టి బ్రెజిల్ గుండా ప్రవహించి అట్లాంటిక్‌లో కలుస్తుంది.

- బ్రెజిల్‌లో దీనిని 'ది పవర్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్' అని పిలుస్తారు. ఈ నదిపైన నిర్మించిన డ్యామ్ వల్ల 320 కి. మీల పొడవైన 'సోబ్రాడిన్హో సరస్సు' ఏర్పడింది.

**సరస్సులు : - 1) టిటికాక సరస్సు :** బొలీవియా, పెరూ దేశాల మధ్య గల మంచినీటి సరస్సు.

- దక్షిణ అమెరికాలో ఎత్తైన సరస్సు. ప్రపంచంలో రవాణాకు ఉపయోగపడే అతి ఎత్తైన సరస్సు. ఇది పురాతన 'ఇన్‌కా' ప్రజల నివాస ప్రాంతం

2) **మరకైబో :-** వెనిజులా ఉత్తరాన గల సరస్సు. అతి పురాతన సరస్సు. దీనిని అఖాతం లేదా లాగున్‌గా చెబుతారు.

- దీనికి ఉత్తరాన వెనిజులా సింధుశాఖ ఉంది. వెనిజులాలో అత్యధిక ముడి చమురు నిక్షేపాలు దొరికే ప్రాంతం.

3) **పోపో సరస్సు:-** ఆల్టిప్లానో పీఠభూమిలో గల ఉప్పు నీటి సరస్సు. ఇక్కడ పురాతన రెడ్ ఇండియన్ల ఆధారాలు ఈ సరస్సుల చుట్టూ దొరుకుతాయి.

4) **మార్ చికూట సరస్సు :-** అంతః స్థలీలు ప్రవాహం గల ఉప్పు నీటి సరస్సు. అర్జెంటీనా దేశం మధ్యలో గలదు. డల్స్ నది ఇందులోకి ప్రవేశిస్తుంది.

5) **అర్జెంటీనో సరస్సు :** ఇది అర్జెంటీనాలో ఉంది. శాంతా క్రూయిజ్ నది ఇక్కడి నుంచి ప్రారంభమవుతుంది.

**జలసంధులు :-** 1) మాగెల్లాన్ జలసంధి:- దక్షిణ అమెరికాలోని ప్రధాన చిలీ భాగాన్ని , ''ట యెర్రా డెలాప్యూగో'' ప్రాంతాన్ని వేరు చేసే జలసంధి. అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాలను కలుపుతుంది.

- మాగెల్లాన్ అనే సాహసికుడు 1519-1520 సంవత్సరాల మధ్యకాలంలో ప్రపంచయాత్రలో భాగంగా మొదటిసారిగా దీని గుండా ప్రయాణించాడు.

2) **డ్రేక్స్ పాసేజి:-** దక్షిణ అమెరికా కొనలో గల కేప్‌హార్న్‌కు అంటార్కిటికా ఖండానికి చెందిన దక్షిణ షెట్‌ల్యాండ్ ద్వీపాలకు మధ్యగల జలభాగాన్ని డ్రేక్స్ పాసేజి అంటారు. అట్లాంటిక్, పసిఫిక్, అంటార్కిటికా మహాసముద్ర జలభాగాలు ఇక్కడ ఉంటాయి.

- పెరూ, చిలీ దేశాల పశ్చిమ తీర ప్రాంతాల్లో ఖండతీరపు అంచు అత్యల్పంగా ఉంటుంది.
- దక్షిణ అమెరికా మొత్తం స్పానిష్, పోర్చ్‌గీసు వలస ప్రాంతంగా ఉంటుంది.
- స్పెయిన్, పోర్చ్‌గీసు భాషల మూలం లాటిన్ కాబట్టి ఈ ప్రాంతాన్ని లాటిన్ అమెరికా అని వ్యవహరిస్తారు. దక్షిణ అమెరికా మధ్య అమెరికా, మెక్సికోలు ఈ లాటిన్ అమెరికాలోని ప్రాంతాలు.
- పెరూ దేశంలోని మచుపిచ్చు అనే ప్రదేశం పురాతన 'ఇన్‌కా' ప్రజల ఆరాధన స్థలం

**దక్షిణ అమెరికా శీతోష్ణస్థితి : -** 1) భూ మధ్య రేఖ ప్రాంతపు శీతోష్ణస్థితి అమెజాన్ నదీ పరీవాహక ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతం ప్రపంచంలోనే దట్టమైన భూమధ్యరేఖ వర్షారణ్యాలు కలిగిన ప్రాంతం .

2) భూ మధ్యరేఖ ప్రాంతానికి ఇరువైపులా సవన్నాలుగా పిలవబడే ఉష్ణమండల గడ్డి భూములకు చెందిన శీతోష్ణస్థితి ప్రాంతం కలదు.

3) ఉష్ణ మండల ఎడారి శీతోష్ణస్థితి పెరూ దక్షిణ భాగం, చిలీ ఉత్తర భాగంలో ఉంది. పసిఫిక్ సముద్రం వెంబడి గల ఈ ఉష్ణ మండల ఎడారిని కలహరి ఎడారి అంటారు. ప్రపంచంలోనే అత్యంత శుష్క ఎడారి (Desert). పెరూ శీతల ప్రవాహం వల్ల ఆండీస్ పర్వతాల పశ్చిమం వైపున ఏర్పడిన ఎడారి.

4) చిలీ దేశపు మధ్య భాగంలో మధ్యధరా శీతోష్ణస్థితి కలదు

5) చిలీ దక్షిణ భాగంలో సంవత్సరం మొత్తం వర్షంపడే సముద్ర ప్రభావిత పశ్చిమ తీర ప్రాంత శీతోష్ణస్థితి ఉంటుంది.

6) అర్జెంటీనా దేశ దక్షిణ భాగాన, ఆండిస్ పర్వతాల తూర్పు వైపున మధ్య అక్షాంశ ఎడారులను పోలిన పెటాగోనియా ఎడారి ఉంది.

7) ఈ పెటాగోనియాకు ఉత్తరం వైపున అర్జెంటీనా దేశంలో సమశీతోష్ణ గడ్డి భూములకు చెందిన స్టెప్పీ శీతోష్ణస్థితి ప్రాంతం కలదు.

### దక్షిణ అమెరికాలోని గడ్డి భూములు

1) లాహోస్ - వెనెజులా దేశంలోని గడ్డి భూములు
2) కంపాలు - బ్రెజిల్ , బొలీవియా గడ్డి భూములు
3) పూనా - బొలీవియా ఉన్నత ప్రాంతంలోని గడ్డి భూములు
4) గ్రాన్‌చాకో - బొలీవియా దక్షిణ భాగం, పరాగ్వే పశ్చిమ ప్రాంతం, అర్జెంటీనా ఉత్తర భాగంలో ఉన్న గడ్డి భూములు
5) సెర్రాడో - బ్రెజిల్ తూర్పువైపున గల గడ్డి భూములు.

- పై 5 రకాలు ఉష్ణ మండల సవన్నా గడ్డి భూముల రకానికి చెందినవి.

6) పంపాలు - అర్జెంటీనా మధ్యభాగంలోని సమశీతోష్ణ స్టెప్పీ రకపు గడ్డి భూములు

- బ్రెజిల్ దేశంలోని చిట్టడవులను కటంగాలు అని పిలుస్తారు. పెరూ, చిలీ దేశ తీర ప్రాంతాలలో లక్షలాధి సంవత్సరాలుగా నిక్షేపించబడ్డ పక్షి రెట్టలు.


**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఏకేఎస్ ఐఏఎస్ ఇన్‌స్టిట్యూట్
అశోక్‌నగర్, హైదరాబాద్
9966330068


